www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

ఎన్నికల్లో శిరోముండనం కేసు ఎఫెక్ట్

- రెండు నియోజకవర్గాల్లో ఎక్కువగా ప్రభావం
- 20 శాతం ఓటు బ్యాంకు ఉన్న దళితులు

ప్రజాశక్తి రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం కలిగించిన వెంకటాయపాలెం దళిత యువకుల శిరోముండనం కేసులో 28 ఏళ్ల తర్వాత ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వెంకటాయపాలెంలో జరిగిన ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రంలోనే తీవ్ర చర్చ నియాంశమయ్యింది. ఐదుగురు దళిత యువకులను వేధించడమే కాక గుండ్లు కొట్టించి, కనుబొమ్మలు సైతం తీసివేయించిన సంఘటన దళితుల ఆత్మస్థైర్యాన్ని మనోభావాలను దెబ్బతీసింది. దీనితో నిందితుడు తోట త్రిమూర్తులు అరెస్టు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఉద్యమాలు నిర్వహించారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీకి ప్రాతినిధ్యం వహించిన తోట త్రిమూర్తులు ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు పలు పార్టీలు మారుతూ 2019లో అధికారం చేపట్టిన వైసిపి గూటికి చేరుకున్నారు. అప్పటి నుంచి దీనిపై న్యాయం కోసం ఎదురు చూస్తున్న దళితులకు, ఎట్టకేలకు ఎన్నికల సమయానికి ముందు తీర్పు రావడం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ దళితులకు సరైన న్యాయం జరగలేదని అసంతప్తితో ఉన్నారు.

దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంను మే20 2021లో హత్య చేసి డోర్ డెలివరీ చేసిన రంపచోడవరం వైసిపి ఎంఎల్‌సి అనంత బాబు, ఇప్పుడు దళితుల శిరోమండనం కేసులో నేరం రుజువైన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇద్దరూ వైసిపికే

చెందినవారు కావడంతో రాష్ట్రంలో దళితులంతా దీనిపై గుర్రుగా ఉన్నారు. దళితులను అవమానపరిచి, హత్యలు చేస్తున్న నేరస్తులకు వైసిపి కొమ్ము కాయడం, వారిని హక్కున చేర్చుకుని ఎంఎల్‌సి పదవులు కట్టబెట్టడంపై దళిత సంఘాలు, మానవ హక్కుల సంఘాలు, తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. రాష్ట్రంలో దళిత ఓటింగ్ 20 శాతం పైగా నమోదవుతుంది. ఈ నేపథ్యంలో నేరస్తులకు తిరిగి టిక్కెట్లు ఇచ్చి పార్టీకి వచ్చే దళిత ఓటింగ్ దూరం చేసుకుంటారా.. లేక నిందితులను పార్టీ నుండి తప్పించి దళిత ఓటర్లను ఆకట్టుకుంటారా అనేది అధినేత చేతిలో ఉంది. ముఖ్యంగా కోనసీమ జిల్లాల్లో ప్రతి నియోజకవర్గంలోనూ 40,000 ఓటింగ్ దళితులు కలిగి ఉన్నారు. కోనసీమ జిల్లా నియోజకవర్గాలైన అమలాపురం, ముమ్మిడివరం, పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ఫలితాన్ని శాసించే స్థాయిలో దళిత ఓటింగ్ ఉంది. శిరోమండనం కేసులో తోట త్రిమూర్తులు సొంత నియోజకవర్గ రామచంద్రపురం కాగా ప్రస్తుతం ఆయన మండపేట నియోజకవర్గ సీటు ఆశిస్తున్నారు. దీంతో రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గంలోనూ 40 వేలు పైగా దళితుల ఓట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో కాపులు, కమ్మ సామాజిక వర్గంలోని అధిక శాతం తెలుగుదేశం పార్టీ వైపు ముగ్గు చూపుతుండగా బిసిలు, మైనార్టీలు వైసిపి వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సమయంలో అభ్యర్థిని గెలిపించేందుకు దళితుల ఓట్లే కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లాలో దళిత ఓటర్లు శిరోమండనం కేసు తీర్పుపై దళితులకు సరైన న్యాయం జరగలేదంటూ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నెల 25 లోపు 2లో..

ఎన్నికలపై క్షేత్ర స్థాయిలో మరింత నిఘా

ప్రజాశక్తి-కొవ్వూరు

ఎన్నికలలో పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు వేశారని, క్షేత్ర స్థాయిలో పర్యటనల నేపథ్యంలో మరింతగా నిఘా పెట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రోహిత్ నాగర్ పేర్కొన్నారు. శనివారం కొవ్వూరు రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ్‌తో సబ్ కలెక్టర్ కార్యాలయంలో రోహిత్ నగర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు చేసే ప్రచారం, ర్యాలీలు, వ్యయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయా సందర్భాల్లో పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చెయ్యడంపై దృష్టి పెట్టాలని సూచించారు. వాటిని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేసేలా హార్డ్ డిస్క్‌లో ఏ రోజుకారోజు భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ సందర్భాల్లో ఆయా ర్యాలీలపై రాజకీయా పార్టీలు ప్రత్యారోపణలు చేస్తారని, వాటినీ సమర్థవంతంగా నిజ నిర్ధారణ చెయ్యడంలో వీడియో క్లిప్‌లు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఆ మేరకు కార్యాచరణపై దృష్టి పెట్టాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రోహిత్

27న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఏప్రియల్ 27వ తేదీన జిల్లాలో 11 కేంద్రాల్లో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తెలిపారు. శనివారం సాయంత్రం డిఆర్ఒ ఛాంబర్‌లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2024పై సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ డిఆర్ఒ నరసింహులు మాట్లాడుతూ, ఏప్రియల్ 27న జిల్లాలోని 11 పరీక్షా కేంద్రాల్లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2024 నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలో 5,844 మంది హాజరవుతున్నట్టు తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్నాహ్నం 1.00 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు గంట ముందుగా ఆయా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఇప్పటికే హాల్ టికెట్స్ పంపించామని చెప్పారు. పోలీసుల అధ్వర్యంలో పోలీసు బందోబస్తు, నగర పాలక సంస్థ అధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న తాగునీటి వసతి శానిటేషన్, గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలలో తాగునీటి వసతి సదుపాయాలు, శానిటేషన్ నిర్వహణా పంచాయతీ వ్యవస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలూ లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చెయ్యాలని అర్బన్ తహసీల్దారు ను ఆదేశించారు. ఈ సమావేశం ప్రిన్సిపల్ బి.రవి, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, ఆర్ఎంసి ఇఇ ఎస్‌కె.మదర్ షా ఆలీ, ఎస్ఇ కె.నాగేశ్వరరావు, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ తరపున పి. జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

కూటమి పార్టీల విజయమే లక్ష్యం

టిడిపి కార్యకర్తల సమావేశంలో పవన్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, యు.కొత్తపల్లి

ఉమ్మడి విజయమే లక్ష్యంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పని చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. 'పిఠాపురంలో కేవలం పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నట్లు భావించాల్సిన అవసరం లేదు. ఇక్కడ వ్యక్తి విజయం కంటే కూటమి విజయం ముఖ్యం. తాను గెలిస్తే వర్మ గెలిచినట్లే. ఈ ఎన్నికలు సమష్టి పోటీ అని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు భావించాలి' అని పవన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం యు.కొత్తపల్లిలో పిఠాపురం నియోజకవర్గ టిడిపి కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు భావించాలన్నారు. ప్రతి చోటా జనసేన పోటీ చేసినట్లు జన సైనికులు, వీర మహిళలు భావిస్తే, ప్రతి చోటా టిడిపి పోటీ చేసినట్లు ఆ పార్టీ కార్యకర్తలు భావించాలన్నారు. బిజెపి కార్యకర్తలు కూడా తాము 175 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు భావించి, మూడు పార్టీల కార్యకర్తలు ఐకమత్యంగా పోరాడితేనే ఉమ్మడి విజయం ఉంటుందన్నారు. వైసిపి పాలనకు ముగింపు పలకాలనేదే లక్ష్యంగా రాష్ట్రంలో వైసిపి పాలన ముగిసి సుస్థిరమైన పాలన ప్రజలకు అందాలనే ఆకాంక్షతోనే టిడిపి క్లిష్ట సమయంలో ఆ పార్టీకి జనసేన అండగా నిలిచిందని గుర్తు చేశారు. బిజెపి సైతం కూటమిలోకి రావడంతో రాష్ట్రంలో వైసిపి పతనం ఖాయమైందన్నారు. పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జ్ వర్మ మాట్లాడుతూ పొత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 144 స్థానాల్లో పవన్ కళ్యాణ్ టిడిపిని మోస్తుంటే, 21 స్థానాలను చంద్రబాబు జనసేనను మోస్తున్నారన్నారు. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పవన్ కళ్యాణ్, ఎంపీ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్ బరిలో ఉన్నారన్నారు. టిడిపి అధినేత ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త వీరిద్దరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జనసేన పార్టీ, లోక్‌సభ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు పాల్గొన్నారు.

సమావేశానికి పవన్ కళ్యాణ్ సుమారు 2 గంటలు ఆలస్యంగా రావడంతో పలువురు నిరాశతో వెనిదిరిగారు. 12 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి 2లో..

సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠం	కనిష్ఠం
కాకినాడ	39	27
రాజమహేంద్రవరం	43	25
అమలాపురం	36	26
తుని	37	25
సామర్లకోట	38	27
మండపేట	41	26
పిఠాపురం	38	27
కొత్తపేట	41	27

చాగల్లులో ప్రజా ఆశీర్వాద సభ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలో ఎస్‌సి ఏరియాలో వి.వి.వినాయక్ వీధిలో ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు గడపగడపకూ వెళ్లి రాబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం పథకాలు ఆగకుండా ఉండాలంటే వైఎస్.జగన్‌ను మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశాంతి, వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ చెల్లింకల దుర్గా మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు గంధ్రుతు సురేంద్ర, గంధ్రోతు సూర్యనారాయణ జుట్ట ఏడుకొండలు, జాలెం వెంకట్రావు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

యోగా కోర్సులో దరఖాస్తుల స్వీకరణ : నన్నయ విసి

ప్రజాశక్తి-రాజానగరం

నన్నయ యూనివర్సిటీ ద్వారా శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పిజి డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విసి.ఆచార్య కె పద్మరాజు తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేశారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పిజి డిప్లొమా ఇన్ యోగా వన్ ఇయర్ పార్ట్ టైమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నా మన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన స్త్రీ, పురుషులు పిజి డిప్లొమా ఇన్ యోగా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు మే 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.6 వేలు, బయట వారికి రూ.10 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, యోగా సంస్థ ప్రతినిధులు జివిఎస్.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో బత్తుల ఆరోపణలు

ప్రజాశక్తి-రాజానగరం

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఓటమి భయంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాజానగరం మండలం వైసిపి ఇన్ ఛార్జ్ దూలం పెద్ద విమర్శించారు. నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్ల లో వైసిపి పాత్ర ఉందని కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆరోపణపై రాజానగరం వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శనివారం విలేకర్ల ఏర్పాటు చేశారు. ఎండల కన్వీనర్ మాట్లాడుతూ ఒకే ఇంట్లో రెండు కుటుంబాలు ఉంటే వాటిని దొంగ ఓట్లుగా ఫిర్యాదు చేయడంపై బత్తులకు ఓటర్ల నమోదులో ఉన్న అవగాహన బయట పడిందన్నారు. ఓటమి భయంతో దొంగ ఓట్లు డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. ప్రచారం కోసం ఇటువంటి చవకబారు రాజకీయ మానుకోవాలి హితవు పలికారు. జెడ్‌పిటిసి సభ్యుడు వాసంశెట్టి పెద్ది, దివాన్ చెరువు సొసైటీ అధ్యక్షుడు గంగిశెట్టి సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బత్తుల దొంగ ఓట్లు నమోదు చేశారని వీటి వివరాలు బయట పెడతామన్నారు. దీనిలో మండల సర్పంచ్ సమాఖ్య సంఘం అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, రాజానగరం సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉపసర్పంచ్ కొల్లి వీర్రాజు, మాజీ సర్పంచ్ లు ఉండమట్ల రాజబాబు, గుండి నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారావుకు బిఫామ్ అందజేత

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి చేతుల మీదుగా బిఫామ్ అందుకున్నారు. అనంతరం వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి వీధి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలని, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అలుపెరగని పోరాటం చేయాలన్నారు.

తనిఖీలను ముమ్మరం చేయాలి

ఎన్నికల వ్యయ పరిశీలకుడు రోహిత్ నాగర్

ప్రజాశక్తి-గోపాలపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు, రాజమహేంద్రవరం నియోజకవర్గాల ఎన్నికల వ్యయపరిశీలకులు రోహిత్ నాగర్ అన్నారు. గోపాలపురం నియోజకవర్గంలోని గోపాలపురం మండలం జగన్నాథపురం సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టును శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రత్యేక పరిశీలన బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు. ఆయన వెంట ఆర్‌ఓ కె.లక్ష్మీ శివజ్యోతి, ట్రయినీ కలెక్టర్ కె.సువర్ణ, నియోజకవర్గ వ్యయపరిశీలకులు కె. సుబ్బారావు, తహశీల్దార్ డి.వనజాక్షి, డిటి సాకే కృష్ణ సిబ్బంది ఉన్నారు.

జగన్నాథపురం సరిహద్దు చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న రోహిత్ నాగర్

క్షతగాత్రులకు హోమ్ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-గోపాలపురం

రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న గోపాలపురం నియోజకవర్గానికి చెందిన వైసిపి కార్యకర్తలు, అభిమానులను రాష్ట్ర హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ తానేటి వనిత పరామర్శించారు. శనివారం హోం మంత్రి రాజానగరం, రాజమహేంద్రవరంల్లో పర్యటించారు. రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రుల్లో నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన మిర్యాల రాంబాబును పరామర్శించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్లజర్ల గ్రామానికి చెందిన కలపాల గణేష్ బాబు ను, సాయి హాస్పిటల్ లో దేవరపల్లి మండలం కురుకురు గ్రామానికి చెందిన పల్లపు అబ్బులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్షతగాత్రులను వారి కుటుంబ సభ్యులతో హోం మంత్రి మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిచ్చారు. సంబంధిత వైద్యం అందిస్తున్న వైద్యాధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఉండాలని నాయకులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు నామినేషన్ కార్యక్రమం విజయోత్సవ ర్యాలీగా జరిగి.. తిరుగు ప్రయాణంలో కార్యకర్తలు, అభిమానులు ప్రమాదానికి గురయ్యారని తెలిసి తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని తెలిపారు. వైద్యుల సూచనల ప్రకారం క్షతగాత్రులు విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల, దేవరపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మంత్రి వనిత

జెడ్‌పి పాఠశాల్లో బేటీ బచావో-బేటీ పఢావో

ప్రజాశక్తి-పెరవలి

ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం కానూరు సెక్టార్ పరిధిలో శనివారం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం సెక్టర్ సూపర్‌వైజర్ ఎం.బాల సరస్వతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం తదితర అంశాలను వివరించారు. గుడ్డు టచ్ బ్యాడ్ టచ్, యుక్త వయసు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. బాలికలకు తెలియని వారు దగ్గర ఎలా ఉండాలి ఎంత జాగ్రత్తగా మెలగాలి వివరించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందుగా క్లాస్ టీచర్‌కు తెలియజేయాలన్నారు. అనంతరం తల్లిదండ్రులకు, మహిళా పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలకు చెప్పాలన్నారు. యుక్త వయసు బాలికల్లో వచ్చే మార్పులు గురించి ఆరోగ్యకర విషయాలు వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బి.నాగవేణి ఎస్.జయలక్ష్మి నారాయణ, జి.నాగలక్ష్మి, ఆర్. వెంకటలక్ష్మి, ఎం.నాగలక్ష్మి, కె.కనివాలా, మహిళా పోలీస్, ఉపాధ్యా యులు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఖండవల్లిలో ఎంఎల్ఎ తనయుని ప్రచారం

ప్రజాశక్తి-పెరవలి

ఖండవల్లిలో శనివారం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి జి. శ్రీనివాస్ నాయుడు తనయుడు వరుణ్ సాయి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడి వైసిపి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి చేసిన లబ్ధి చూసి ఓట్లు వేయాలన్నారు. తన తండ్రి గ్రామానికి పలు అభివృద్ధి పథకాలు, సిసి రోడ్డు, నిరుపేదలకు ఇంటి స్థలాలు, సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ క్లినిక్ పలు గ్రామానికి ఏర్పాటు చేయించారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్, వైసిపి నేతలు పాల్గొన్నారు.

'దళితులను ముంచిన జగన్ ప్రభుత్వం'

ప్రజాశక్తి-నిడదవోలు

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే అందరికీ సమాన అవకాశాలు దక్కాలని అంబేద్కర్ ఆశిస్తే రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం అందుకు భిన్నంగా దళితులను ముంచిందని టిడిపి దళిత నాయకులు అంబటి వెంకట రమణ విమర్శించారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ దాదాపు 27 పథకాలు గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేస్తే జగన్ ప్రభుత్వం ఆ 27 పథకాలను తీసేసిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్‌సిలకు ఒరిగేదేమీ లేదన్నారు. నిడదవోలు నియోజ కవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ తో పాటు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లోని కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

ఎన్నికల్లో శిరోముండనం కేసు ఎఫెక్ట్

(మొదటి పేజీ నుంచి)

ఎవరెవరికి టికెట్లు ఇస్తారోనని దళితులు ఎదురుచూస్తున్నారు. నేరస్తులకు పట్టం కట్టి దళితుల ఆగ్రహానికి గురికాకుండా ఉండేందుకు స్వాతంత్ర్య పార్టీ అధినేత పావులు కదుపుతున్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్ షోలో నేరస్తులకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. దీంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులను పార్టీ సీనియర్ నాయకులను అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఈ నెల 25తో నామినేషన్ల ఘట్టం ముగియనున్న నేపథ్యంలో ఎవరెవరికి సీట్లు అనేది స్పష్టం అవుతుందని తద్వారా దళిత సంఘాలు తమ కార్యాచరణను ప్రకటిస్తారని పలువురు దళిత సంఘం నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కూటమి పార్టీల విజయమే లక్ష్యం

(మొదటి పేజీ నుంచి)

ఉండగా 2.15 గంటలకు పవన్ చేరుకోవడంతో ఒక్కసారిగా అభిమానులు, టిడిపి కార్యకర్తలు మీదకు రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని సైతం వినబడకుండా విజిల్స్, గోల నడుమ సమావేశం సాగింది.

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిఆర్.స్పందన చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్లోని గన్నీస్ శుభమస్తు ఫంక్షన్ హాల్ వద్ద శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మాజీ డిప్యూటీ మేయర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు ప్రారంభించారు.

29న వాహనాలకు వేలం

ప్రజాశక్తి-గోపాలపురం

దేవరపల్లి ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 29న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఇబి సిఐ కెవి.స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్ఇబి స్టేషన్కు సంబంధించి వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలకు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 29న 11 గంటలకు దేవరపల్లి ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనేవారు ఆధార కార్డు తీసుకువచ్చి రూ.5వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. పాట దక్కించుకున్న వారు అదే రోజు వేలం సొమ్ము తో పాటు జిఎస్టి కలిపి చెల్లించాలన్నారు. వివరాలకు ఎస్ఇబి దేవరపల్లి స్టేషన్ నందు సంప్రదించాలన్నారు.

యువత ఎన్నికల విధులు నిర్వహించే అవకాశం

ప్రజాశక్తి-కడియం

మండల పరిధిలో ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ పూర్తిచేసి 18 సంవత్సరాలు నిండిన యువత ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు అవకాశం ఉందని కడియం సిఐ పేర్కొన్నారు. అలాగే రిటైర్డ్ పోలీస్ సిబ్బంది మరియు ఎక్స్‌సర్వీస్‌మెన్ ఎవరైనా కడియం మండల పరిధిలో ఎన్నికల రోజున విధులు నిర్వహించేందుకు ఆసక్తి కలిగివుంటే కడియం పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సిఐ బి.తులసీ ధర్ కోరారు. ఇందుకుగాను ఎన్నికల నిర్వహణ భతిని ఆరోజుకు చెల్లిస్తారని అన్నారు. అలాగే పోలీసు శాఖ నుండి ప్రశంసా పత్రం కూడా అందజేస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలో పలుచోట్ల విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.విజయ్ ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడిద రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వీధి, సంఘం కాలనీ రోడ్, గాంధీ నగర్, పార్థసారథి నగర్, సయ్యద్‌అలీ పేట, బిక్కిన అమ్మనగర్, బాబు, బాబు కన్వెన్షన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల ఉంటుందన్నారు.

మార్కొండపాడులో ఎన్నికల సభ

ప్రజాశక్తి-చాగల్లు

మార్కొండపాడులో శనివారం బిసి ఏరియాలో ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు గెలుపు కోసం సభ నిర్వహించారు. ఈ సభ లో కొవ్వూరు నియోజవర్గ టిడిపి నాయకులు పెండ్యాల అచ్చిబాబు , హరేకృష్ణ, పి.కె.రంగారావు, ఉప్పులూరి బాబ్జి చిరంజీవి, కొప్పాక విజయ కుమార్, బోడె సుబ్రహ్మణ్య, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

మద్యాన్ని ధ్వంసం చేస్తున్న అధికారులు

సీజ్ చేసిన మద్యం ధ్వంసం

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని శనివారం ధ్వంసం చేశారు. ఎఎస్‌పి బాషా ఆధ్వర్యంలో 168.89 లీటర్ల మద్యం, 10.8 లీటర్ల సారాను మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఎస్ అమరబాబు, ఎస్ఇబి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుంకర సాయి స్వరూప్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనం ఢీకొని యాచకుని మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారున శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని బిచ్చగాడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివారలు ప్రకారం..మృతిడి వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉండవచ్చుని, బిచ్చగాడు మురారి నుంచి గండేపల్లి వైపు వస్తూ ఉండగా వెనుక నుంచి ఏదో గుర్తు తెలియని వాహనం గుద్ది వెళ్లిపోయినట్లు తెలిపారు. బిచ్చగాడికి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రామకృష్ణ తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని పోతుల వారి వీధికి చెందిన తాళాబత్తుల చాందిని మధు రాఘవదేవి అలియాస్ చాందిని(20) ఈనెల 10 తేదీ నుంచి కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. యువతి తండ్రి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. యువతి చాందిని వివరాలు తెలిసినవారు 9440796589, 0885724233 నెంబర్లను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

ప్రమాదవశాత్తు కాలువలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

నల్లజర్ల మండలం నబిపేట గ్రామంలో మర్రి. మారియ్య.(56) ఎర్ర కాలువలో గేదెలను కడుగుతూ నీట మునిగి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం.. మారియ్య ఉదయం ఉపాధి హామీ పథకం పనిలోకి వెళ్లి వచ్చి అనంతరం గేదెను నీళ్లు పెట్టేందుకు కాలువ వద్దకు తోలు కెళ్లాడు. గేదెను కడుగుతున్న సమయంలో గేదే లోతులోనికి లాక్కెళ్ళిపోవడంతో మునిగిపోయి చనిపోయాడు. మారయ్య కొరకు స్థానికులు నీటిలో గాలింపు చర్యలు చేపట్టి కొంతసేపటికి బయటకు తీశారు. మారయ్యకు భార్య రాఘవులు, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

25 ఎపి రెసిడెన్షియల్ టెస్టు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 25న ఎపి రెసిడెన్సియల్ స్కూలు అడ్మిషన్ టెస్టు, ఎపి ఎపి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు తెలిపారు. శనివారం ఎపిఆర్ ఎస్ కాట్-ఎపి ఆర్ఎస్ కాట్ 2024, ఎపి ఆర్‌జెసి డిగ్రీ సెట్ 2024పై డిఆర్ఒ ఛాంబర్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ఏప్రిల్ 25న రెండు సెషన్స్‌లో నగరంలోనీ ఆరు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎపి ఆర్ఎస్ కాట్ 2024 ఆరు కేంద్రాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం12.00 వరకు, రెండవ సెషన్ 3 కేంద్రాలలో ఎపి ఆర్‌జెసి అండ్ డిగ్రీ సెట్ 2024 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.00 వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ బి.రవి, ఆర్ఎంసి ఇఇ ఎస్‌కె మదర్ షా ఆలీ, ఎస్ఐ కె.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి సేవలు నిల్..!

-అష్టకష్టాలు పడుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - సామర్లకోట

బస్సు ఎక్కేందుకు ఎగబడుతున్న ప్రయాణికులు

అసలే వేసవి..ఆపై ఆర్‌టిసి బస్సుల కోసం మండుటెండలో ప్రయాణికుల ఎదురుచూపులు. గత మూడు రోజులుగా ప్రయాణికులకు జిల్లాలో ఆర్‌టిసి సేవలు కరువయ్యాయి. దీంతో ప్రయాణికులు అష్టకష్టాలను అనుభవించక తప్పని పరిస్థితి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం యాత్ర సందర్భంగా నిర్వహించిన రోడ్డు షోలు, బహిరంగ సభలకు ప్రజలను తరలించేందుకు ఆర్‌టిసి బస్సులను పెద్దఎత్తున వినియోగించారు. దీంతో ఆర్‌టిసిపై ఆధారపడి ప్రయాణించే ప్రయాణికులు, విద్యార్థులు తీవ్రమైన ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ప్రధానంగా సామర్లకోట జంక్షన్‌లో శనివారం ప్రయాణికుల రద్దీకి

బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

అనుగుణంగా ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో బస్టాండులో మండుతున్న ఎండలో ఎదురుచూపులు తప్పలేదు. రాజానగరం మీదుగా రాజమహేంద్రవరం వెళ్లేందుకు బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణీకులు, విద్యార్థులు తీవ్రమైన ఇక్కట్లను ఎదుర్కొన్నారు. వేసవి ఉక్కపోత, ఎండల తీవ్రత అధికంగా ఉండగా వివాహ ముహుర్తాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య అధికం అయ్యింది. బస్టాండులో ప్రయాణికులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఎండలోనే బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకుంది. ప్రయాణికులకు అవసరమైన మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆర్‌టిసి యాజమాన్యాల ప్రకటనలు ఆచరణలో పూజ్యంగానే కన్పిస్తున్నాయి. అవసరమైన బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎంసిసి)కన్వీనర్లు ఎంపిడిఒ జి.ఉషారాణి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో, మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోలింగ్ శాతాన్ని పెంచే అవగాహన ప్రక్రియలో భాగంగా మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన పోలింగ్ శాతాన్ని సాధించాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఫ్లెక్సీలతో ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.సురేష్, ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి ఎన్.సత్యనారాయణమూర్తి, పంచాయతీల కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

తూ.గో.జిల్లా గోపాలపురం మండలం వేళ్ళచింతలగూడెం గ్రామ కాపురస్తుడు **చంద్రాల భాస్కరరావు** కుమారుడు **చంద్రాల బాబురావు** తెలియచేయునది వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోన **3420/2021**తో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా నేను క్రియం పొందిన స్థిరాస్థి కలదు. ఈ ఆస్తికి సంభందించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకోని ది.16/4/2024 వతేదిన జిరాక్స్ నిమిత్తం కొవ్వూరులో మా ఇంటి దగ్గర నుంచి మెయిన్ బజార్‌లోని జెరాక్స్ సెంటర్‌కు బైకుపై వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికినవారు క్రింద తెలియపరచిన అడ్రెస్ కు సమాచారం తెలియచేయండి.

అడ్రస్ : **చంద్రాల బాబురావు**,
S/o.చంద్రాల భాస్కరరావు, D.No:4/64,
వేళ్ళచింతలగూడెం,గోపాలపురం మండలం,
మొబైల్ :8374846996

స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన ఆర్ఒ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు శనివారం ఇవిఎం, వివి ప్యాట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించారు. మెక్లారిన్ గ్రౌండ్స్‌లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఎఆర్ఓ చల్లన్నదొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్ఓ వెంకటరావు

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలో ఏ ప్రాంతంలో కూడా వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ ఎన్‌వివి.సత్యనారాయణ ఆదేశించారు. శనివారం ఆయన పెద్దాపురం మున్సిపాలిటీని సందర్శించి మంచినీటి సరఫరా, మంచినీటి అవసరాలు, బోర్లు పనితీరు తదితర అంశాలపై అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి బోర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటించాలన్నారు. అనంతరం ఆయన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో పోలింగ్ ప్రక్రియపై, పోలింగ్ శాతం పెంపుదలపై స్వీప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ ఆదినారాయణరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, ఆర్ఒ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి మూడో రోజున శనివారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం నామినేషన్లు దాఖలు ప్రక్రియ ముమ్మరం అయ్యే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ఒ వెంకటరావు తెలిపారు.

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.26/2022

మద్యన:
కుప్పిలి రాధ వగైరా ... **వాదులు**

మరియు

1. గడ్డిమోద అశోక్, తండ్రి: కొమరయ్య, రైల్వే క్వార్టర్స్, రాజమండ్రి
2. తాతపూడి వెంకటరమణ తండ్రి: త్రిమూర్తులు రైల్వే ట్రాక్‌మెన్, డోర్.నెం.4-302, శృతి హాస్పటల్ ఎదురుగా, బొమ్మూరు, తూ॥గో॥జిల్లా

... **ప్రతివాదులు**

పై నెంబరు దావాలో రెండవ ప్రతివాది హాజరు కోరుతూ శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు సమన్లు వంపిననూ సమన్లు తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచున్నందున ది.22-04-2024వ తేదీన ఉదయం గం॥ 10-30 ని॥ లకు రెండవ ప్రతివాది పై నెంబరు దావాలో వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరుకానియెడల పరోక్షమందు కేసు నిర్ణయింపబడును. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ బహిరంగా ప్రకటన చేయడమైనది.

వాయిదా: 22-04-2022

జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: AMALAPURAM
S.O.P. No. 01 / 2024
(In the court of the succession of the Estate of Late Bandaru Ananthalaxmi, W/o. Bandaru Ramachandra Rao)
Between: **Succession O.P. No.01/2024**
Dr. Bandaru Srinivasa Rao, S/o. Ramachandra Rao, Amalapuram ...Petitioner
And
Bandaru Ramachandra Rao, S/o. Subbarao, Amalapuram ...Respondent

పై నెంబరు పిటిషన్‌లో బండారు అనంతలక్ష్మి, W/o. రామచంద్రరావు గారు ది.10-11-2021వ తేదీన కాలంచేసియున్నందున ఆమె పేరున ఉన్న ఈ దిగువ ఉదహరించిన కంపెనీలలో షేర్లు పిటీషనరు పేర ట్రాన్సఫరు చేసుకొనుటకు ఆమె వారసుడిగా పిటిషనరు పేర సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుచూ పై శ్రీ కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసినారు. కావున ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నచో అట్టివారు పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**06-05-2024** సం॥రం తేదీన ఉదయం **10.30** ని॥లకు హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

Sr. No.	Name of the Security	ISIN	Quantity of Securities to be transmitted	Actual Value	Present Value	Total Value
01	Adani Ports and Special Economic Zone Limited - New Equity Shares of Rs.2/- afer Sub-Division	INE742F01042	39		39 x 796 =	31,044
02	Amara Raja Energy & Mobility Limited # New Equity Shares of Re.1/- after Sub-Division	INE885A01032	400		400 x 697 =	2,71,600
03	Biocon Limited Equity Shares	INE376G01013	2400		2400 x 236=	5,66,400
04	HDFC Bank Limited # New Equity Shares with Face value Re.1/- afer Sub-Division	INE040A01034	445		445 x 1532=	6,81,740
05	ITC Limited Equity Shares of Re.1/- after split	INE154A01025	300		300 x 437 =	1,31,100
06	JIO Financial Services Limited # Equity Shares	INE758E01017	410		410 x 260 =	92,660
07	Larsen & Toubro Limited - Equity Shares of Rs.2/- each	INE018A01030	300		300 x 3054=	9,16,200
08	LIC Housing Finance Ltd., New Equity Shares of Rs.2/- afer Sub-Division	INE115A01026	100		100 x 457 =	45,700
09	MFR Limited - Equity Shares	INE883A01011	8		8 x 111448=	8,91,584
10	Reliance Industries Llimited Equity Shares	INE002A01018	410		410 x 2393=	9,81,130
11	State Bank of India # New Equity Shares of FV Re.1/- afer Sub-Division	INE062A01020	201		201 x 560 =	1,12,560
12	Sun Pharmaceuticals Ltd. - New Equity Shares of Re.1/- afer Sub-Division	INE044A01036	80		80 x 1195 =	95,600
13.	TATA Consultancy Services Limited Equity Shares of Re.1/- afer Sub-Division	INE467B01029	70		70 x 3457 =	2,41,990
					Total :	50,99,308

Kakinada
Date: 20-04-2024

MD.AZAM
N.NAGABABU, పిటిషనర్ తరపు న్యాయవాదులు
Amalapuram, Kakinada, Cell: 9052525248, 9848749786

సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

22న చినరాజప్ప నామినేషన్

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 22వ తేదీన నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్లు టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 22వ తేదీ సోమవారం ఉదయం 8.30 గంటలకు సామర్లకోట మండలం అచ్చంపేటలోని తన ఇంటి నుంచి ర్యాలీగా బయలుదేరి సామర్లకోట మీదుగా పెద్దాపురం క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుని, ఉదయం 10:30 గంటలకు పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రాజప్ప కోరారు. కాగా ఇప్పటికే రాజప్ప ఎన్నికల నామినేషన్ పత్రాలను ఎంఎల్‌ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్ అయినవిల్లి వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

శృంగార వల్లభ స్వామికి రూ.2.57 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,16,520 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వడ్డి శ్రీనివాస్ తెలిపారు. అన్నదాన విరాళాల ద్వారా రూ.31,328, శేషఖండన ద్వారా రూ 9,040, తులాభారం ద్వారా రూ.500 ఆదాయం సమకూరిందని వివరించారు. యాత్రికులకు ఉదయం పులిహార, మధ్యాహ్నం మహా అన్నదానం, వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు

సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనానికి ఆహ్వానం

ప్రజాశక్తి - పిఠాపురం

ఆంధ్ర విశ్వ కళాపరిషత్, ట్రాన్స్ డిసిప్లనరి రీసెర్చ్ హబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే సాహిత్య రంగ ప్రతినిధుల సదస్సుకు ఆమ్వానం అందినట్లు గౌరీ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సు సంచాలకులు ప్రొఫెసర్ సీతారత్నం, సదస్సు కో- కన్వీనర్ డాక్టర్ విజయభారతి ఇందుకు సంబంధించి ఆహ్వానపత్రికను పంపినట్లు చెప్పారు. ఆధునిక సాహిత్యంలో సామాజిక చైతన్యం అనే అంశంపై ప్రసంగంతోపాటు కవి సమ్మేళనంలో పాల్గొంటానని తెలిపారు. ఈ సందర్భంగా సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, సాహితీ మిత్రులు, కళాకారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారని ఎంపిడిఒ నారాయణ తెలిపారు. ఇప్పటి వరకూ మండలంలో 259 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారని వెల్లడించారు.

ఘనంగా 'బాబు' పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమాటి కాశి ఆధ్వర్యంలో చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు పరిమి బాబు, ఇప్పర్ల బాబీ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, కంటిపూడి రామయ్య, రెడ్డి సుబ్బారావు, పైల వెంకన్న పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారులది కీలకపాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నివాస్

ప్రజాశక్తి - కాకినాడ

పోలింగ్ ప్రక్రియ అంతటిలో సెక్టోరియల్ అధికారులదే కీలకపాత్ర అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. శనివారం కాకినాడ ఉమ్మడి తూర్పుగోదావరి జడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సెక్టోరియల్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ రోజున సెక్టోరియల్ అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించడం, ఇవిఎం, వివిప్యాట్స్ పనితీరు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్స్ సెక్టోరియల్ అధికారుల విధులు తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులకు తమకు కేటాయించిన రూట్‌లో తప్పనిసరిగా మూడుసార్లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో దొర్లిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకుని 2024 సాధారణ ఎన్నికల్లో సిబ్బంది శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. సెక్టోరియల్ అధికారులు పోలింగ్ ప్రక్రియ, ఇవిఎంల పనితీరుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రతి సెక్టోరియల్ అధికారికి పది నుంచి పన్నెండు పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ఈ పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయానికి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యేవిధంగా సెక్టోరియల్ అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో, పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద పోలింగ్ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పని చేయలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలోనైనా ఇవిఎం, వివిప్యాట్స్ లలో టెక్నికల్‌గా సమస్యలు తలత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు పడకుండా టాయిలెట్స్, విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో సెక్టోరియల్ అధికారులు నూరు శాతం నిమగ్నమై ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైయిని కలెక్టర్ హెచ్.ఎస్.భావన, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఇతర మాస్టర్ ట్రైనీస్ పాల్గొన్నారు.

ప్రేరణ ఉత్సవంలో కోనసీమ విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు

స్థానిక నవోదయ విద్యాలయంలో శనివారం జరిగిన ప్రేరణ ఉత్సవం పోటీల్లో కోనసీమ జిల్లా నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.రాంబాబు పాల్గొని మాట్లాడారు. కోనసీమ జిల్లా నుంచి 200 మంది విద్యార్థులతోపాటు 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఆర్.కమలం మాట్లాడుతూ ప్రేరణ ఉత్సవంలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించి చినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ కె.రామకృ ష్ణయ్య మాట్లాడుతూ ఈ పోటీల్లో ఒక్కొక్క విభాగం నుంచి 15 మంది చొప్పున 30 మం దిని ఎంపిక చేసి వారికి వ్యక్తిగత ఇంటర్వ్యూ, క్విజ్ పోటీలు నిర్వహించి కేవలం ఇద్దరిని మాత్రమే ఎంపిక చేస్తారన్నారు. జిల్లాకు ఇద్దరు చొప్పున పది జిల్లాల నుంచి ఎంపికైన 20 మంది విద్యార్థులు, వారితోపాటు పదిమంది ఉపాధ్యాయులు గుజరాత్‌లోని వాడ్ నగర్ గ్రామంలో వారం రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్, లెఫ్ట్‌నెంట్ నసవల సత్యనారాయణ, ఉపాధ్యాయులు వి.జగన్మోహన రావు, గురుగుబెల్లి పాపారావు, సుధీర్ కుమార్, డి.చక్రవర్తి, వి.ప్రేమలత, ఎం.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎపి జట్టుకు కరప విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - కరప

రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

మండలంలోని గురజనాపల్లి వద్దిపినిడి పాపారావు జడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతికి చెందిన ఇద్దరు విద్యార్థునులు ఆంధ్రప్రదేశ్ రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. శనివారం పాఠశాల హెచ్‌ఎం ఎ.సాయిమోహన్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థునులు జ్యోతిచంద్రిక, సునంద తేజశ్రీ ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఈ నెల 27 నుంచి 28 వరకూ పూణేలో జరుగు తున్న 67వ స్కూల్ గేమ్స్ అఖిలభారత రగ్బీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గత నవంబర్ 20 నుంచి 22 వరకు జరిగిన 67 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా జట్టు తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపారని చెప్పారు. శనివారం పూణేకు వెళుతున్న క్రీడాకారిణులను స్టాఫ్ సెక్రటరీ బి.ప్రసాద రావు, ఎస్‌ఎంసి ఛైర్మన్ వద్దిపినిడి వీరబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవాణా ఖర్చుల నిమిత్తం వారికి హెచ్‌ఎం రూ.1000 అందచేశారు. ఈ కార్యక్రమంలో వి.రమణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు నాగలింగేశ్వరరావు, జి.అర్జునరావు పాల్గొన్నారు.

విద్యార్థులపై చర్యలు తీసుకుంటే సహించేది లేదు

ప్రజాశక్తి - జగ్గంపేట

ఈ నెల 19 న సిఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పవన్‌కు మద్దతుగా నినాదాలు చేసిన ఆదిత్య విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటే సహించేది లేదని జనసేన పార్టీ జగ్గంపేట నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం జగన్‌కు స్వాగతం పలికేందుకు ఆదిత్య యాజమాన్యం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద స్వాగతం పలికేందుకు విద్యార్థులను ఎడిబి రోడ్డుపైకి తీసుకొచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సిఎం జగన్‌కు వ్యతిరేకంగా బాబులకే బాబు కళ్యాణ్ బాబు అంటూ నినాదాలు చేశారని అన్నారు. అయితే దీనిపై కళాశాల యాజమాన్యం విద్యార్థులను సస్పెండ్ చేస్తూ లెటర్‌ను విడుదల చేసిందన్నారు. యాజమాన్యం చర్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండి స్తుందన్నారు. విద్యార్థులను సస్పెండ్ చేసి నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నది వాస్తవం అయితే కళాశాలను ముట్టి ముట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి జ్యోతుల నెహ్రూ అధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బి.శ్రీనివాస్, మెరిసే రామకృష్ణ, మదరపు వీరబాబు, బొడ్డుకొండ వెంకటరమణ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్

ఆయుర్వేదంతో శాశ్వత ఆరోగ్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ప్రకృతి మానవాళికి ప్రసాదించిన ఆయుర్వేదం శారీరిక, మానసిక అనారోగ్యాలను నిర్మూలించి శాశ్వత ఆరోగ్యాన్ని అందిస్తుందని ఆయుర్వేదం వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ అన్నారు. శనివారం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ వైద్య విధానంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, రాజా పాల్గొన్నారు.

మూడో రోజు నామినేషన్స్ నిల్

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం అసెంబ్లీ ఎన్నికలకు సబంధించి శనివారం మూడో రోజు ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఆర్‌ఒ, జెసి ఎస్.రామసుందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలను నోటీస్ బోర్డ్‌లో ప్రదర్శించామని నామినేషన్ పత్రాల దాఖల్లో ఎవరికైనా సందేహాలు ఉంటే ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు. నామినేషన్ దాఖలుకు 25 తేదీ ఆఖరు అని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు దృష్టిలో పెట్టుకోవాలని ఆయన సూచించారు.

సారా విక్రయాలను అరికట్టాలి

-కలెక్టర్‌ను కోరిన పౌర సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ స్మార్ట్ సిటీలో యథేచ్ఛగా జరుగుతున్న సారా విక్రయాలను అరికట్టాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. శనివారం కలెక్టర్ జె.నివాస్‌ను పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటిమొగ, దుమ్ములపేట, కొత్త కాకినాడ, పర్లోపేట, గొడారిగుంట, కొండేలుపేట ప్రాంతాల్లో విచ్చలవిడిగా సారా అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. సారా విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల కమిషన్ సుమోటోగా స్వీకరించి సారా విక్రయాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని ఆయన కోరారు. నేమాం, హోప్ ఐలాండ్, గాడిమొగ, ఉప్పలంక ప్రాంతాల్లో తయారవుతున్న సారా కాకినాడ సిటీకి పెద్దఎత్తున చేరుతుందని కలెక్టర్‌కు వివరించారు. సీడ్ ప్లాస్టిక్ కవర్లలో తీసుకొస్తున్న సారా రూ.1000 నుంచి రూ.1500 వరకూ అమ్మకాలు సాగిస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలతో సారా అమ్మకం దారులకు సంబంధాలు ఉండటంతో సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులను అప్రమత్తం చేసి సారాను అరికట్టాలని కోరారు.

అంబులెన్స్ సర్వీస్‌కి రూ.10 వేల వితరణ

ప్రజాశక్తి - కరప

అభినయ ఫౌండేషన్ ఉచిత అంబులెన్స్ సర్వీస్ చేస్తున్న మారుతి వ్యాన్‌కు టైర్లు కొనుగోలుకు రిటైర్డ్ చీఫ్ లేబర్ కమిషనర్ పి.శ్రీనివాసరావు రూ.10 వేలు వితరణ చేశారని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మట్టపర్తి శ్రీధర్ సిద్ధు తెలిపారు. ఎంతోమందికి ఎన్నో విధాలుగా అవసరానికి ఉపయోగపడుతున్న ఉచిత అంబులెన్స్ సర్వీస్ వ్యానుకు అవసరమైన టైర్లు, ఇతర మరమ్మతులు కోసం ఈ వితరణ చేశారని తెలిపారు. కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఇందుకు సహకారం అందించారని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య విశిష్టతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో సజావుగా ఎన్నికల నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ప్రతి అంశం లోను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పాటిస్తూ స్వేచ్ఛా యుతంగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ల పరిపుష్టికి బలోపే తానికి ఓటు హక్కు అత్యంత కీలకమన్నారు. దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉందన్నారు. మంచి వ్యక్తులను తమ అభ్యర్థులుగా ఎంపిక చేసుకుంటే అభివృద్ధికి పట్టం కడతారన్నారు.ఎన్నికల అనంతరం గెలుపొందినవారు ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగమని అలాంటి ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా ఎన్నికల సంఘం కృషి చేస్తోందన్నారు. ఓటు హక్కు ప్రజలను పాలించే ప్రతినిధులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఒక మహత్తరమైన అవకాశమన్నారు. ఎన్నికలు అనేవి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలని, నాయకులు తాము చేసిన ప్రజోపయోగమైన కార్యక్రమాల ద్వారా హుందాగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రచారం చేసి, తమ పనితీరు ఆధారంగా ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. గెలుపు, ఓటములు సహజమని ప్రజాస్వామ్యం శాశ్వతంగా ఉంటుందని ఎన్నికలంటే ప్రజాస్వామ్య మనుగడకు ఒకవరమని ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కు ప్రజల తలరాతలను మారు స్తుందన్నారు. ఓటరు విజ్ఞతపైనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర కీలకమని. రాజకీయ అభ్యర్థుల తలరాతలు మార్చే శక్తి ప్రజాస్వామ్య విధాతలైన ఓటర్లకు ఉందన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడంతో పాటుగా, ప్రజల తలసరి ఆదాయం పెరిగే చర్యలు చేపట్టాలని. ప్రజల జీవన ప్రమాణాలస్థాయి పెరగడానికి కూడా చర్యలు తీసుకోవాలని ఆర్థికాభివృద్ధికి అగ్రతాంబూలమివ్వాలని. అభ్యర్థుల గుణగణాలను బట్టి ఓటేసే వివేకం ప్రజలకు వుండాలన్నారు. ఎన్నికలు ముగిశాక ప్రయోజనాలే పరమావధిగా ఎంపికైన నాయకులు పనిచే యాలన్నారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా

రంగు మారిన తాగునీరు

పట్టణంలో రంగు మారిన తాగునీరు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో సరఫరా అవుతున్న తాగునీరు రంగు మారడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత 20 రోజులుగా పచ్చటి రంగుతో మంచినీరు సరఫరా అవుతుందని దీనితోపాటు దుర్వాసన వస్తుందనీ దీనివల్ల తాగేందుకు మనస్కరించడం లేదని ఇబ్బందికరంగా ఉంటోందనీ ప్రజలు తెలియజేశారు. నీటిని తాగలేక ఆ వాసన భరించలేక లబోదిబోమంటున్నారు . దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని సలాది సతీష్ నాయుడు విలేకరులకు తెలిపారు.

ఇంటింటా కూటమి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి -కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ తిరిగి కూటమి నాయకులు శనివారం ప్రచారం చేశారు. బండారు సత్యానందరావు విజయానికి తోడ్పడి కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శీను, బండారు సత్తిబాబు, మిద్దె ఆదినారాయణ, బీర ఇసాక్, కముజు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బండారు ఎన్నికల ప్రచారం

ఆత్రేయపురం సార్వత్రిక పురస్కరించుకుని ర్యాలీ గ్రామంలో శనివారం ప్రజాగళం ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు.

ఎంఎల్ఎ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- మండపేట

పట్టణం లోగల సూర్య కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాదిగ, రెల్లి ఉపకులాల ఆత్మీయ సమావేశం శనివారం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కెఎస్. జవహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ చెయ్యను అన్న జగన్‌మోహన్ రెడ్డి కి అండగా వుండాల లేక వర్గీకరణకు అనుకూలంగా వున్న చంద్రబాబు వెంట వుండాలో దళితులు తేల్చుకోవాలని అన్నారు. 28 సంవత్సరాల క్రితం దళితులకు శిరోముండనం చేసి అవమానించి శిక్ష పడిన వ్యక్తిని ఇంకా కొద్దిమంది దళితులు సమర్థిస్తున్నారంటే ఒక్కసారి ఆలోచించు కోవాలన్నారు. దళితులంతా ఏకపక్షంగా టిడిపికి అండగా నిలబడి ఎంఎల్ఎగా వేగుళ్ల జోగేశ్వరరావును, ఎంపిగా గంటి హరీష్ మాధుర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

పనులు లేక ఉపాధి వేతన దారుల ఇబ్బందులు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం రూరల్

ఉపాధి హామీ చట్టంలో పనిచేసే వేతన హక్కు దారులకు పని కరువైందని, పలువురు ఉపాధి హామీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వేతన హక్కు దారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలం లోని జాబ్ కార్డులు కలిగి ఉన్న 8313 మంది ఉండగా వీరిలో 1500 మందికి మాత్రమే ఉపాధి పనులు కల్పిస్తున్నారని, వేసవి సమయంలో చెరువు పూడికతీత పనులు ప్రధానంగా ఉంటాయన్నారు. ఏప్రిల్ నెలలో ప్రారంభించాల్సిన పనులు ఇంతవరకు చేపట్టలేదన్నారు. మండలంలో అంగర, వడ్లమూరు, వల్లూరు, నేలటూరు, వాకతిప్ప, కోరుమిల్లి గ్రామాల్లో 11 చెరువుల్లో పూడికతీత పనులకు సంబంధించి 20,950 పని దినాలు, వాటికి సంబంధించి రూ.57 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. అయితే ఇంతవరకు చెరువుల్లో నీరు ఆరబెట్టక పోవడం కారణంగా తమకు పనులు లేకుండా పోయిం దన్నారు. అలాగే టేకి, వడ్లమూరు, కాలేరు గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ఆ గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టడం లేదని ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో పనులు కల్పించాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా త్వరగా పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు .

ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పాలెపు ధర్మారావు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాంగ్రెస్ పార్టీ అంటే సెక్యులర్ పార్టీ అని అలాంటి పార్టీపై ఆరోపణ చేయడం తగదని, లేనిపోని ఆరోపణలు చేస్తున్నటువంటి వ్యక్తులపై పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకోవాలని పాలెపు ధర్మారావు అన్నారు. ఆయన శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎఅభ్యర్థిగా టిక్కెట్టు కేటాయింపులో ఎటువంటి ప్రలోభాలు గాని, రాజకీయ పలుకుబడులు గాని చేయలేదని కేవలం సామాజిక వర్గాల వారీగా కేటాయింపుల్లో భాగంగా తనకు టిక్కెట్టు లభించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనకు టిక్కెట్ స్వచ్ఛందంగానే ఇచ్చిందని జిల్లాకు చెందినటువంటి ఏడు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని బిసి సామాజిక వర్గానికి అధిష్టానం కేటాయించడంతో తనకు టిక్కెట్ లభించింది అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో తనకు లభిస్తున్నటువంటి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేకనే సొంత పార్టీలో ఉన్నటువంటి సత్తి బాపూజీ లేనిపోని ఆరోపణలు చేస్తూ పార్టీ పైన ,నాయకులు పైన బురద చల్లడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్ పై చేస్తున్నావని ఆరోపణలే తప్ప వాళ్లకు ఎలాంటి డబ్బులు ఆశ చూపి టిక్కెట్ తెచ్చు కోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పి ఇప్పుడు తనపై బురద జల్లుతూ రాజకీయాలు చేయడం తగదని ధర్మారావు అన్నారు. . పార్టీ అధిష్టానం ఎలా నడుచుకోమంటే అలా నడుచుకుంటానని ధర్మారావు పేర్కొన్నారు.

పాలెపు ధర్మారావు

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, రాష్ట్ర నాయకులు కర్రి రామస్వామి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, రాష్ట్ర మహిళా నాయకురాలు మాకిరెడ్డి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని నర్సిపూడి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు ఆనందంగా వీక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను, బహుమతులను, మెడల్స్ ఎంఇఒ-2 ఎవి.సుబ్బ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేటుకు దీటుగా ప్రతిభ కనబరుస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

మెడల్స్ అందుకున్న విద్యార్థులతో ఎంఇఒ-2 సుబ్బరాజు

'పి.గన్నవరం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్‌ను మార్చాలి'

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రస్తుతం పి.గన్నవరం నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఉన్న శ్రీ రామ చంద్ర మూర్తి స్థానంలో వేరే వారిని నియమించాలని టిడిపి, బిజెపి, జనసేన అభ్యర్థి గిడ్డి సత్య నారాయణరావు అన్నారు. జిల్లా పరిషత్ డిపార్ట్మెంట్‌లో సిఇఒగా ఉండి ప్రస్తుత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్‌పి చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణు గోపాల రావుతో కలిసి పని చేసిన ఆయనను ఇక్కడ రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఎలా నియమిస్తారంటూ ప్రశ్నించారు. ఇదే విషయమై ఏప్రిల్ 8 వ తేదీన ఎలక్షన్ కమిషన్ కు, కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. మామిడికుదురు మండలం పెదపట్నం లంక గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఈ విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబు, మామిడికుదురు మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా, పెదపట్నం లంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్ (చిన్ని), పి. గన్నవరం నియోజకవర్గం సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు తదితరులు పాల్గొన్నారు

లంక గ్రామాల్లో ఉమ్మడి అభ్యర్థి గిడ్డి ప్రచారం

లంక గ్రామాలైన బి.దొడ్డవరం, పెదపట్నంలంక లో శనివారం పి గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తో కలిసి ప్రచారం నిర్వహించారు పెదపట్నంలంక లో ముందుగా కార్యకర్తలు ఏర్పాటు చేసినకేక్ కట్ చేసి అందరికి పంచారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇరిగేషన్ కాలువ ఏర్పాటుకుప్రాధాన్యతఇస్తామన్నారు. డ్రెయిన్ సదుపాయం, తాగు నీరు, నదీ కోత నివారణ కు గ్రోయన్లు ఏర్పాటు కు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు తనతో పాటు ఎంపీ అభ్యర్థి హరీష్ మాధూర్‌ను గెలిపించాలనికోరారు. ఈ ప్రచారం లో జెడిపి మాజీ చైర్మన్ నామన రాంబాబు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జనసేన మండల శాఖ అధ్యక్షులు జె.శ్రీనివాసా రాజా, పెదపట్నం లంక సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్, విళ్ల సుబ్బారావు, అడబాల తాతకాపు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.17లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి వారి దేవస్థానం నందు శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,59,316 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్‌నకు రూ.58,493 వెరశి మొత్తం రూ.2,17,809 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు స్వామి వారిని 3,296మంది దర్శించుకోగా 2,371మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.

పొన్న వాహనంపై వెంకన్న దర్శనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడ పల్లి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శని వారం ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు వేకువ జాము నుండి మేలు కొలుపు, తదితర కార్యక్ర మాలను పండితులు ఖండవల్లి ప్రసాదా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు రాత్రి 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి పొన్న వాహనసేవ లో కొలువు తీరారు ఈ సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో వేలాది మంది యాత్రికులు పాల్గొన్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లో వేచి ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ఆలయం మాడవీధులలో ప్రదర్శన చేసుకునే భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా కార్పెట్లు, టెంట్లు ఏర్పాటు చేశారు. వికలాంగులు చిన్నపిల్లలు మరియు వృద్ధులు ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు.

పొన్నవాహన సేవలో వెంకన్న

పవన్ ప్రచారం ఊపందుకోనేనా..?

- సమావేశాలతోనే సరి పెడతారా..?
- పిఠాపురంలో జనసేన పరిస్థితి ఏమిటి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలోనే ఉమ్మడి జిల్లాపైనే జనసేన ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. 2019 ఎన్నికల్లో ఆపార్టీకి అత్యధిక ఓట్లు ఇక్కడి నుంచే వచ్చాయి. దీంతో ఈసారి కూడా కూటమిలో భాగంగా 6 స్థానాల్లో పోటీ చేస్తోంది. అందులోనూ స్వయంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి బరిలో ఉండడంతో ఈ జిల్లాలో ఎన్నికల ఫలితాలపై అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పిఠాపురంతోపాటు జిల్లావ్యాప్తంగా జనసేన హవా చాటుతుందని ఆ పార్టీ శ్రేణులు ఆశిస్తున్నాయి. అయితే ప్రచారం మాత్రం అందుకు తగ్గట్టుగా ఉందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్వయంగా పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురంలో ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేసిన దాఖలాలు లేవు. తన మొదటి నాలుగు రోజుల పర్యటనలో కేవలం రెండు రోజులు మాత్రమే ఆయన నియోజకవర్గానికి కేటాయించగలిగారు. ఆ తర్వాత ఒకరోజు గృహప్రవేశం పేరుతో ఉగాది కార్యక్రమం కోసం వచ్చారు. ఈ సందర్భాల్లో బషీర్ బీబీ దర్గా సందర్శన పేరుతో చేసిన ర్యాలీ మినహా పెద్దగా కార్యక్రమాలు లేవు. అంతకుముందు చేబ్రోలులో ఒక బహిరంగ సభ నిర్వహించినా జనసేన ఆశించిన స్పందన అంతగా కనిపించలేదు. తాజాగా యూ.కొత్తపల్లి మండల కేంద్రంలో టిడిపి నేతలతో సమీక్ష నిర్వహించారు. అది కూడా తూతూ మంత్రంగానే ముగియడంతో ఆ పార్టీ శ్రేణులు అసహనాన్ని వ్యక్తం చేయడం కనిపించింది. వీటితోపాటుగా కొన్ని అంతర్గత సమావేశాలు, చర్చలు మాత్రమే జరిపారు. పూర్తి స్థాయిలో పవన్ కళ్యాణ్ ఎప్పుడు ప్రచారం చేస్తారన్నది ఇప్పటివరకు స్పష్టత లేదు. ఈ నెల 23న ఆయన నామినేషన్ వేసేందుకు మళ్లీ ఇక్కడికి వస్తున్నారు. అదే రోజున ఉప్పాడలో బహిరంగ సభ నిర్వహిస్తారు. అయితే ఆ తర్వాత నుంచైనా పిఠాపురంలో విస్తృత ప్రచారం చేసే అవకాశాలు ఏ మేరకు ఉన్నాయనేది పార్టీ నేతలకు సైతం స్పష్టత లేదు.

యు.కొత్తపల్లిలో శనివారం పవన్ కల్యాణ్ పాల్గొన్న సమావేశంలో టిడిపి, జనసేన కార్యకర్తలు

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో పర్యటనలు తగ్గట్టుగా ఆయన షెడ్యూల్ ఖరారు చేశారు. దీంతో తాను పోటీ చేస్తున్న పిఠాపురానికి ఎంత సమయం కేటాయిస్తారనే దానిమీద అందరిలోనూ అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుతో సహా కొందరు జబర్దస్త్ ఆర్టిస్టులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన జనసేన కార్యకర్తలు మాత్రం ఊరూరా తిరిగి కొన్ని ఇళ్లల్లో ప్రచారం నిర్వహించారు. ఇటీవల గొల్లప్రోలులో నాగబాబు నిర్వహించిన ర్యాలీకి మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మరింత విస్తృతంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాల్సిన పవన్ కళ్యాణ్ పిఠాపురంపై తగిన శ్రద్ధ పెట్టడం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. దీన్ని జనసేన ఏ విధంగా సరి చేసుకుంటుంది, ప్రచారాన్ని ఎలా ముమ్మరం చేస్తుందన్న దాన్ని బట్టే తుది ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఇక జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలలో పరిస్థితి చూస్తే జనసేన నాయకులు ఒక్కొక్కరుగా కండువాలు మార్చేస్తున్నారు. కోనసీమ జిల్లాలో అయితే గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో సగం మందికి పైనే పార్టీని విడిపోయారు. అమలాపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన డిఎంఆర్ శేఖర్ కూడా తాజాగా జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పేసుకున్నారు. మిగిలిన నేతలు కూడా పార్టీలు మారుతున్న తరుణంలో వారిని కనీసం బుజ్జగించి పార్టీలో కొనసాగేవిధంగా ప్రయత్నం కూడా జరగడం లేదు. దీంతో జనసేనలో తీవ్రమైన అసంతృప్తులు, అసహనాలు, అలకలు బయట పడుతున్నాయి. కాకినాడ జిల్లాలో కూడా పలువురు ఆ పార్టీని వీడిపోతున్నారు. దీంతో జనసేన జిల్లా వ్యాప్తంగా ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి బదులుగా ఉన్న నాయకుల్ని కాపాడుకోవడానికి మాత్రమే పరిమితమైనట్లుగా కనిపిస్తుంది. పోటీలో ఉన్న రాజోలులో ప్రచారం ఇప్పటికీ ముమ్మరం కాలేదన్న అభిప్రాయం వినబడుతుంది. పి.గన్నవరంలో కూడా దాదాపు అదే పరిస్థితి నెలకొంది. ఒక కాకినాడ రూరల్, రాజనగరం, నిడదవోలుల్లో మాత్రమే అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అధినేత కూడా దానికి తోడయితే మరింత ఊపు అందుకునే అవకాశం ఉంది. దీంతో తుది ఫలితాలు ఎలా ఉంటాయి.? పవన్ కళ్యాణ్ జిల్లాలో పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయన ప్రభావం ఏ మేరకు చూపగలరు.? జనసేన ఆశించిన ఫలితాలు దక్కుతాయా.? కూటమికి జనసేన గుదిబండలా మారుతుందా, లేకుంటే కూటమి విజయానికి సహకారాన్ని అందిస్తుందా అన్నది ఇప్పుడు అందరిలోనూ చర్చలు జరుగుతున్నాయి.

కోడ్ ఉల్లంఘనపై కేసు నమోదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వైసిపి ముమ్మిడివరం అసెంబ్లీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ నామినేషన్ దాఖలు సందర్భంగా శుక్రవారం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద 100 మీటర్ల దూరం దాటి రాకూడదనే నిబంధనలు ఉల్లంఘించి, ఆర్ఒ కార్యాలయం గేటు వద్దకు అధిక సంఖ్యలో పొన్నాడ అనుచరులు చేరి నినాదాలు చేసిన సంఘటనపై ఆర్ఒ సూచనల మేరకు ముమ్మిడివరం పోలీసులు 40 మందిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

నేడు వసంత కుమార్ వర్ధంతి సభ

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

పచ్చిమాల వసంత్ కుమార్

ప్రజా ఉద్యమ నేత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంత కుమార్ ప్రథమ వర్ధంతి సభను నేడు అమలాపురం మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదుర్రు బుద్ధ విహార్ చైర్మన్ ఎస్ఎస్ఆర్.భూపతి, సీనియర్ బౌద్ధ ఉపాసకులు కెవివి సత్యనారాయణ బౌద్ధ సాంప్రదాయం ప్రకారం ఈ సభను నిర్వహిస్తారని తెలిపారు. వసంత కుమార్ విద్యార్థి దశ నుంచీ ఎస్ఎఫ్ఐ నాయకునిగా చురుకైన పాత్ర పోషించారు. ప్రజా సంఘాల నాయకునిగా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని కీలక పాత్ర పోషించిన వసంత కుమార్‌కు ఘనమైన నివాళులు అర్పించాలని, సభలో ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

కాలిపోతున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల గ్రామంలో ప్రధాన రహదారి చెంతన (ప్రైవేట్ ఆసుపత్రి) సమీపంలో 15 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్ శనివారం కాలిపోయింది. ఎండల తీవ్రత వల్ల అనికొందరు, అధికలోడు వల్ల అనికొందరు అంటున్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్‌పై సుమారు 50 నుంచి 60 సర్వీస్‌లు ఉంటాయని, 6 నుండి 8 ఎసిలు కూడా ఉంటాయని తెలిపారు. అధికలోడు, ఎండ తీవ్రత కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌లో గ్యాస్ ఉత్పత్తి అయ్యి లోపల గల ఆయిల్ సీల్‌లు కరిగిపోయి కాలిపోయి ఉంటాయని స్థానికంగా విద్యుత్ పని చేసే యువకులు తెలిపారు. అటువంటి సందర్భాల్లో ఆయిల్ బయటకు వెదజల్లులుందన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యమే దీనికి కారమణి స్థానికులు అంటున్నారు. విదువయత్ ఛార్జీలు పెంచడం మీద ఉన్న శ్రద్ధ, నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో సరఫరాకు సరిపడా పనుముట్లు ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపించడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతధికారులు స్పందించి, మరిన్ని సమస్యలు తలెత్తకుండా, ఎటువంటి ప్రమాదాలూ జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రచారంలో పాల్గొన్న దాట్ల సుబ్బరాజు, హరీష్ మాధుర్

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

ప్రజాశక్తి -ఐ.పోలవరం

టిడిపి ముమ్మిడివరం అభ్యర్థి దాట్ల సుబ్బరాజు శనివారం ప్రచారం నిర్వహించారు. ఐ.పోలవరం, టి.కొత్తపల్లిలో ఎంఎల్ఎ అభ్యర్థి సుబ్బరాజు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలో సత్తెమ్మతల్లి ఆలయాన్ని సందర్శించుకుని అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాజుకు స్థానిక ప్రజలు సాదరంగా ఆహ్వానం పలికారు. హారతులు పట్టారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా మిగిలి పోయిన పలు సమస్యలు సుబ్బరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ వైసిపి అయిదేళ్ల పాలనలో అభివద్ధిని గాలికి వదిలేసిందన్నారు. స్థానిక ఎంఎల్ఎ అసమర్థ పనితీరు వల్ల ముమ్మిడివరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేసిన పరిస్థితి కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గెలిచిన ఏడాది రోజుల వ్యవధిలోనే అపరిష్కృతంగా మిగిలి పోయిన పలు సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరావు, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, సాగిరాజు సూరి బాబు రాజు, కాకర్లపూడి రాజేష్, పిన్నమరాజు శివరాజు, కాకర్లపూడి బుజ్జి, సాకా సీతాదేవి, బీర సత్య కుమారి, దాసరి జగదీశ్వరి, మల్లాడి కాసులమ్మ, మద్దింశెట్టి పురుషోత్తం, దేవు రాంబాబు, రాయపురెడ్డి బాబీ, మల్లిపూడి రాజా, ఉద్దిస బుజ్జి, సవరపు ప్రసాద్, పిల్లా గోపి, సంగాని ప్రసాద్, సవరపు వెంకట్, నక్కా రామకృష్ణ, బొంతు శ్రీరాములు, బొంతు ప్రసాద్, పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఉద్భవ్-2024 ముగింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యాలు

ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల (ఆర్ట్స్ కళాశాల)లో ఉద్భవ్-2024 ఉత్సవాలు శనివారం ఘనంగా ఉమగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. నేతృత్వంలో విద్యార్థుల్లో సజనాత్మకత, ప్రతిభను, నాయకత్వాన్ని పెంపొందించే విధంగా వార్షిక సాంస్కృతిక ఉత్సవాన్ని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులే సారథులుగా నేతృత్వం వహించి, నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల మధ్య సామాజిక సంబంధాలు పెంపొందించడానికి, నైపుణ్యాల ప్రదర్శనకు, కళాత్మక వ్యక్తికరణకు, ఆలోచనల వినియోగానికి, విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన వారితో ఆరోగ్యకరమైన సంబంధాలు పెంపొందించుకోవడానికి ఒక వేదికగా మారిందని కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ప్రారంభమైన ఈ ఉత్సవం విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు, ఆహారం, ఆటలు ప్రమోషన్ స్టాల్స్ మొదలగు 70 స్టాల్స్ ద్వారా అలరించింది. నాట్యం, సంగీతం వంటి సాంస్కృతిక పోటీలను నిర్వహించారు ప్రముఖ నాట్యాచార్యులు మేడిది నాగేశ్వరరావు, పసుమర్తి శ్రీనివాస శర్మ, సంగీత విధ్వాంసులు ఎస్.మధుసూదన్ ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటిరోజు ఈ ఉద్భవ్ ఉత్సవాన్ని వీక్షించడానికి సిఐడి ఎఎస్‌పి గోపాలకృష్ణ, డిప్యూటీ కలెక్టర్ సువర్ణ, ఎం.భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఉత్సవాల్లో రెండో రోజు గౌరవ అతిథులుగా కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాహుల్, ఫ్రాంక్లిన్ డైరెక్టర్ శివ పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో 5కె రన్, 100 మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెం షాట్ పుట్ పోటీలను నిర్వహించారు. మూడో రోజు ముగింపు సమావేశంలో కళాశాల ఉన్నత విద్యాశాఖ ఆర్‌జెడి డాక్టర్ శోభారాణి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్, కళాశాల పూర్వ విద్యార్థి, తిరుమల విద్యాసంస్థల అధినేత ఎం.తిరుమలరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక సమన్వయకర్తలుగా విద్యార్థులు విక్రమ్, వాణి, ఫెస్ట్ సమన్వయకర్తలుగా సత్యం సూర్యనారాయణ, జి.రాకేష్, పాత్రికేయ సమన్వయకర్తగా సింగవరపు రాజ భూషణం వ్యవహరించారు.

రాజోలులో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందిస్తున్న జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్

• అట్టహాసంగా దేవ నామినేషన్

రాజోలు : రాజోలు నియోజకవర్గ టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేవ వరప్రసాద్ శనివారం రాజోలులో నామినేషన్ దాఖలు చేశారు.పలు దేవాలయాల్లో దేవ పూజలు చేసి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ జన సందోహంతో మలికిపురం, లక్కవరం, శివకోటి మీదుగా రాజోలు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు పద్మరాజు, మాజీ ఎమ్మెల్యే వేమా,రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మూడు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు.

• స్వతంత్ర అభ్యర్థిగా బర్రె ఆనంద్‌నామినేషన్

రాజానగరం: రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా బర్రె ఆనంద్ కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. వీటిని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్ర వర్షిణికి అందజేశారు.

• మూడో రోజు ఒకే నామినేషన్

ముమ్మిడివరం :సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టంలో భాగంగా మూడో రోజైన శనివారం ఒక నామినేషన్ దాఖలైనట్లు నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావు తెలిపారు. ముమ్మిడివరం అసెంబ్లీకి జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి వడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్‌ఓకు సమర్పించారు. నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్ఓ తెలిపారు.

• స్వతంత్ర అభ్యర్థిగా దేవి ప్రసాద్ నామినేషన్

అంబాజీపేట : పి.గన్నవరం నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా అంబాజీపేట చెందిన న్యాయవాది మాకె దేవీ ప్రసాద్ శనివారం పి.గన్నవరం తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీరామచంద్రమూర్తికి రెండు సెట్లు నామినేషన్ పత్రాలు అందించారు. ఆయన వెంట తలపాగ సత్యనారాయణ, నాగిరెడ్డి దుర్గాప్రసాద్,ఎమ్. నాగేశ్వరరావు, బైరిశెట్టి సాయిబాబు, నాయకులు తదితరులు ఉన్నారు.

• రామచంద్రపురం అసెంబ్లీ మరో రెండు నామినేషన్ లు

రామచంద్రపురం : రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం శనివారం మరో రెండు నామినేషన్ లు దాఖలు అయ్యాయి. వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ మూడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థిగా కాటే సుబ్రహ్మణ్యం నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు ఏడు నామినేషన్ లు దాఖలు అయ్యాయి.

యువత ఓట్లే కీలకం

ఓటర్లలో 46 శాతం వీరే...
జిల్లాలో పెరిగిన ఓటర్లు
మరో 28,853 మందికి అవకాశం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో నేతల తలరాతల్ని మార్చే ఓటుది కీలక పాత్ర. అందరూ తప్పనిసరిగా ప్రజాస్వామ్య వాతావరణంలో ఓటు హక్కుని వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ సూచిస్తుంది. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని చెబుతుంది. ఈ నేపథ్యంలో నేతల భవిష్యత్తుని మార్చడంలో యువ ఓటర్లు కీలకంగా మారారు. కాకినాడ జిల్లాలో 46 శాతం మంది ఈ ఓటర్లే ఉన్నారు. 18 ఏళ్ల సంవత్సరాలు నిండిన వారందరికీ ఎన్నికల సంఘం ఓటు హక్కుని కల్పించింది. ఆ మేరకు ఓటు హక్కును పొందే విధంగా చైతన్య కార్యక్రమాలను కూడా నిర్వహించింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనా ఈనెల 15 వరకూ ఓటును నమోదు చేసుకుని అవకాశం కల్పించింది. దాంతో జిల్లాలో గణనీయంగా ఓటర్ల సంఖ్య పెరిగింది.

7.36 లక్షల యువ ఓటర్లు

జిల్లాలో పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా తాజా లెక్కల ప్రకారం 15,99,985 మంది ఓటర్లున్నారు. వీరిలో 7,88,105 మంది పురుషులు, 8,10,871 మంది మహిళా ఓటర్లున్నారు. మొత్తంగా 18 ఏళ్ల నుంచి 39 మధ్య వయస్సు కలిగిన 7,36,101 మంది యువ ఓటర్లే ఉన్నారు. 18-19 ఏళ్ల మధ్య 26,241 మంది, 20-29 ఏళ్ల మధ్య 2,68,776 మంది, 30-39 ఏళ్ల మధ్య 4,41,084 మంది ఓటర్లున్నారు.

కొత్త ఓటర్లు 28,853 మంది

ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కును పొందేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 15వ తేదీ వరకు ఫామ్ 6 దరఖాస్తులను స్వీకరించగా కొత్తగా 28,853 మందికి ఓటు హక్కు కల్పించారు. దీనిలో భాగంగా జనవరి 22 నుంచి ఈనెల 16 వరకు నియోజవర్గాల్లో పెరిగిన ఓటర్లను పరిశీలిస్తే కాకినాడ రూరల్ లో అత్యధికంగా 6,701 మంది, పిఠాపురంలో 5,092, కాకినాడ సిటీలో 4,121, జగ్గంపేటలో 3,625, తునిలో 2,878, పెద్దాపురంలో 2,621, ప్రత్తిపాడులో 2,296 మంది ఓట్లర్లు పెరిగారు. మొత్తంగా పెరిగిన ఓటర్లలో యువతే ఎక్కువ మంది ఉన్నారు.

పత్రాలు లేకుంటే పైసలు సీజ్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్ర సరిహద్దుతో పాటుగా జిల్లాల సరిహద్దుల్లో కూడా అవసరమైన చోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. డబ్బులు, బంగారం, వెండి, మద్యం, విలువైన వస్తువులు భారీగా పట్టుబడుతోంది. దీంతో ఎంత వరకు డబ్బు, బంగార, వెండిని వెంట తీసుకెళ్లొచ్చు.. ఒకవేళ తీసుకెళితే ఎలాంటి ఆధారాలు ఉండాలి అనే నిబంధనలపై చర్చ జరుగుతోంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. పరిమితికి మించి తీసుకెళ్తే తప్పనిసరిగా లెక్క చూపించాలి.

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రూ.50వేలు వరకు మాత్రమే డబ్బులు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. ఒకవేళ అంతకంటే ఎక్కువ తీసుకెళ్లాల్సి వస్తే.. ఆ నగదుకు సంబంధించిన వివరాలు, సరైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి.. ఎక్కడికి తీసుకెళుతున్నారు వంటి అంశాలను చెప్పాల్సిందే. ఒకవేళ డబ్బులు తీసుకెళ్లేవారు ఇచ్చే డాక్యుమెంట్లు, చెప్పే విషయాల్లో నిజాలు లేకపోతే ఆ డబ్బుల్ని స్వాధీనం చేసుకుంటారు. సరైన పత్రాలు చూపించిన తర్వాతే తిరిగి ఆ నగదును అప్పగిస్తారు. అప్పటి వరకు ఆ డబ్బులు కోర్టు కస్టడీలో ఉంటాయి. ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. డబ్బులు మాత్రమే కాదు.. బంగారం, వెండి తదితర ఆభరణాలు, విలువైన వస్తువుల్ని కూడా పరిమితికి మించి తీసుకెళ్లకూడదు.. ఒకవేళ తీసుకెళితే సరైన ఆధారాలు ఇవ్వాల్సిందే. బంగారం వెండి తదితర వస్తువులు సైతం తగిన పత్రాలు పట్టుకుని మాత్రమే ప్రయాణాలు చేయాలి. ఒకవేళ తీసుకెళ్లకపోతే సీజ్ చేస్తారు.

డబ్బులు, బంగారం, వెండి మాత్రమే కాదు.. బ్యాంకు అకౌంట్లపై కూడా నిఘా ఉంచింది ఎన్నికల సంఘం. అపరిచిత వ్యక్తులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేసే అవకాశం ఇవ్వకూడదంటున్నారు అధికారులు. గత ఆరు నెలల్లో ఖాతాల్లో జమైన మొత్తాలకు మించి నగదు జమ కాకుండా చూసుకోవాలని.. ఒక వేళ ఖాతాలో జమ చేసే డబ్బులకు సంబంధించి అధికారుల్లో అనుమానం ఉంటే ఆధారాలు చూపించాల్సిందే. అవకాశం ఉన్నంత వరకు ఇతరులకు అకౌంట్ నంబర్‌ను చెప్పకపోవడం మంచిది. వివాహాలు, ఇతర శుభకార్యాలు, అత్యవసర వైద్య ఖర్చులు, వ్యాపార చెల్లింపులు చేసే వారు తగిన ఆధారాలతో డబ్బులు తీసుకెళ్లాల్సి ఉంగుంది. ఆన్‌లైన్ చెల్లింపుల వివరాలు కూడా దగ్గర ఉంచుకోవడం మంచిది. ప్రస్తుతం వివాహాలు జరుగుతున్నాయి.. బంగారంతో పాటుగా వస్త్రాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందుకు పెద్ద మొత్తంలో డబ్బుల్ని వెంట తీసుకెళ్లాల్సి వస్తుంది.. వారు కూడా సరైన డాక్యుమెంట్లు, వివరాలు ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవు. అలాగే భారీ మొత్తంలో చీరలు, వస్త్రాలు కొనుగోలు చేసినా ఆ షాపు నుంచి కచ్చితంగా బిల్లులు తీసుకోవాల్సిందే.. చీరలకు లెక్క చెప్పకపోయినా సీజ్ చేస్తారు. అందుకే ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఎవరైనా డబ్బులు, బంగారం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

కాంగ్రెస్ హయాంలోనే దేశాభివృద్ధి

రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దేశంలో జరిగిన అభివద్ధి అంతా కాంగ్రెస్ చేసిందేనని రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ప్రణాళికా బద్ధంగా ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకుందని ఆయన అన్నారు. స్థానిక సోమాలమ్మ పుంత రోడ్డులోని రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. జిఎస్‌టితో పేదలను, చిరువ్యాపారులను కష్టాల్లోకి నెట్టారన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ల పేరిట రూ.6వేల కోట్లను బిజెపి దోచుకుంద న్నారు. రూ.250 కోట్ల బ్యాలన్స్ షీట్ చూపిన కంపెనీ రూ.850 కోట్లు విరాళం ఇచ్చిందంటే దీని అర్థం క్విడ్ ప్రోకో కాదా అని రుద్రరాజు ప్రశ్నించారు. ఎయిర్ పోర్టులు, ఆర్ఒబిలు, నన్నయ యూనివర్సిటీ ఇలా చెబుతూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని అయన తెలిపారు.

రాష్ట్రంలో బిజెపితో టిడిపి, జనసేన పొత్తులో చేరిపోతే, జగన్ తొత్తుగా మారారని ఫలితంగా జగన్, చంద్రబాబు వేసుకున్న మాస్క్‌లు తొలగిపోయా యన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులకు అప్షన్ లేకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి సమయంలో సమగ్ర అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్‌ని గెలిపించాలని అయన కోరారు. చంద్రబాబు నిజస్వరూపం గురించి.. 'ఒక చరిత్ర - కొన్ని నిజాలు' పేరిట డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వర రావు రాసిన పుస్తకంలో ప్రస్తావించిన అంశాల మాటేమిటని ఆయన ప్రశ్నించారు. ఆ పుస్తకంలో 92, 93, 108, 109, 124, 125,128 తదితర పేజీల్లో చంద్రబాబు గురించి చెప్పింది నిజమా కాదా? ఒకవేళ నిజమైతే ఇప్పుడు ఎలా పొత్తు పెట్టు కున్నారో చెప్పాలన్నారు. త్యాగధనుడు టంగుటూరి ప్రకాశం పంతులుతో పురంధేశ్వరి పోల్చుకోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్‌లో కేంద్రమంత్రిగా వ్యవహరించి, ఆతర్వాత కాంగ్రెస్ వీక్ అయిందని తెల్సి బీజేపీలో చేరారని, గతంలో బాపట్ల, విశాఖ, రాజంపేటల్లో పోటీచేసి ఇప్పుడు రాజమండ్రిలో పోటీకి దిగారని ఆయన పేర్కొన్నారు. అలాగే గతంలో బిజెపి రూపొందించిన పుస్తకంలో 'విభజన హామీల్లో ఉన్న పోలవరం అంశాన్ని కమీషన్ల కోసం, స్వార్థంతో చంద్రబాబు అడిగి తీసుకున్నారని 'ప్రస్తా వించిన అంశాలు మరిచారా? అని ఆయన ప్రశ్నిం చారు. ఈనెల 22న నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు రుద్రరాజు చెప్పారు. ఎన్.రఘువీరారెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని ఆయన చెప్పారు. అలాగే రాజమండ్రి సిటీ, రూరల్ అభ్యర్థులు కూడా నామినేషన్లు వేస్తారని ఆయన తెలిపారు. 23న రాజానగరం అభ్యర్థి నామినేషన్ వేస్తారని తెలిపారు.

వాసంశెట్టి సుభాష్‌తో సర్పంచ్ భూపతిరాజు

నామవానిపాలెం సర్పంచ్ టిడిపి

కాజులూరు : మండలంలోని నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు వెంకటసూర్యనారాయణరాజు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాళ్ల కృష్ణారావు, సహకార సంఘం మాజీ అధ్యక్షులు కొప్పిశెట్టి స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సీతబాబుకు టిడిపి కండువా వేస్తున్న యనమల రామకృష్ణుడు

టిడిపిలోకి మాజీ ఎంపిపి సీతబాబు

ఏలేశ్వరం : ప్రత్తిపాడు మాజీ ఎంపిపి సత్యంశెట్టి సీతారామయ్య (సీతబాబు) వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనను టిడిపి రాష్ట్ర నాయకులు యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు అమ్మంగి మాజీ సర్పంచ్ జార్తరపు వెంకటేశ్వర్లు, లంపకలోవ ఎంపిటిసి పంది భార్గవి, స్టేట్ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వంతు భీమరాజు, పలువురు వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు గొంతెన సురేష్, పలువురు టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

వైసిపిలోకి డిఎంఆర్.శేఖర్

అమలాపురం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సమక్షంలో అమలాపురం జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్ శేఖర్ సోమవారం వైసిపిలో చేరారు. యలమంచిలిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఆయన వైసిపి కండువా కట్టుకున్నారు. లీడ్ కాప్ ఛైర్మన్, రాజోలు వైసిపి నాయకులు బొంతు రాజేశ్వర రావులు, డిఎంఆర్ సతీమణి భవానీ, సలాది చక్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చొప్పెల్లలో పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లకు చెందిన వైసిపి నాయకులు, మాజీ వైస్ సర్పంచ్ సుంకర కామరాజు తన అనుచరులతో, మాజీ ఎంపిటిసి రాయుడు లక్ష్మణరావు శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కొత్తపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పెళ్లలో టిడిపిలో చేరుతున్న సుంకర కామరాజు తదితరులు

టిడిపిలో పలువురు చేరిక

సామర్లకోట : మండలంలో వేట్లపాలేనికి చెందిన సీనియర్ నాయకులు గోలి వెంకట్రావు, ఆయన కుమారుడు, ప్రస్తుత ఉపసర్పంచ్ గోలి శ్రీరామ్‌చౌదరి అనుచరులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వేట్లపాలెం లోని ఒక కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వీరికి పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి పాల్గొన్నారు.

ఎంఎల్ఎ చిన్నరాజప్పతో గోలి శ్రీరామ్‌చౌదరి

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్,

కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ సెక్టార్ అధికారులకు, ఎన్నికల సిబ్బందికు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెసి, రూరల్ ఆర్‌తో తేజ్ భరత్ హాజరై మాట్లాడారు. సాధారణ ఎన్నికలు-2024కి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించామన్నారు. ఓటింగుకు సంబంధించిన ఇవిఎంల పనితీరుపై శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెక్టార్ అధికారులకు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్‌లకు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పిఒలకు, ఇవిఎంల పనితీరుపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలన్నారు. కమిషనింగ్ ఆఫ్ ఇవిఎం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్స్‌లో నిర్వహించే పనిపై వివరించామన్నారు. ఎటువంటి సందేహాలున్నా నివృత్తి చేసుకొవాలన్నారు. ఇందులో భాగంగా షర్ట్ వీడియో క్లిప్ కూడా అందజేసినట్లు తెలిపారు. ఒకటికి రెండుసార్లు లు పునశ్చరణ చేసుకోవాలి అని ఆదేశించారు. మాక్ పోల్‌లో అధికారులు పాటించాల్సిన నియమాలను వివరించారు. అధికారులు, సిబ్బంది ఎవరికీ ఉద్యోగ భాధ్యతల నుంచి మినహాయింపు ఇవ్వడం కుదరదన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ఐ.సాయిబాబు, రూరల్ తహశీల్దార్ వైకెవి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన సిబ్బంది

ఎన్నికల వ్యయ పరిశీలకులను కలిసిన జెసి

రాజమహేంద్రవరం : ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన సమయం నుంచి నిఘా పెట్టామన్నారు జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత దిశా నిర్దేశనం మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఇప్పటికే కొంత మంది నామినేషన్ వేశారని,రానున్న మూడు నాలుగు రోజులలో ఇంకా ఎక్కువ స్థాయిలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వివిధ పార్టీలు, అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేసే క్రమంలో నిర్వహిస్తున్న ర్యాలీల విషయంలో తగిన జాగ్రత్తలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పోటీలో నిలిచే అభ్యర్థులకు సంబంధించి ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు, నామినేషన్ దాఖలు చేసిన సమయంలో అకౌంట్స్ బుక్స్ ఇస్తున్నట్లు తెలియ చేశారు.

ప్రచారం.. ముమ్మరం

27వ డివిజన్‌లో వనమాడి ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని 27వ డివిజన్‌లో టిడిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు ఇంటింటా ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని, సంగిశెట్టి అశోక్, డివిజన్ నాయకులు కోడూరి కుమారస్వామి పెద్ద, నాగం శ్రీనివాస్, నామా విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

వాకలపూడిలో నానాజీ, పృథ్వీరాజ్ ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని వాకలపూడిలో జనసేన నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ, సినీనటుడు పృథ్వీరాజ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. జనసేన నాయకులు ప్రసాద్, చందు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, గాజు గ్లాస్‌కు ఓటు వేయాలని అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సీతయ్య దొర, బిజెపి కాకినాడ పార్లమెంట్ మెంబర్ రంబాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు గింజల శ్రీనివాస్, యార్లగడ్డ రాంకుమార్, వెలగా రామకృష్ణ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో సినీ నటుడు పృథ్వీ ఎన్నికల ప్రచారం

జి.భావారంలో పిల్లి దంపతుల ప్రచారం

భావారంలో పిల్లి దంపతుల ప్రచారం

కాకినాడ రూరల్ : మండలంలోని జి.భావారం గ్రామంలో పిల్లి దంపతులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం టిడిపి, జనసేన పార్టీ శ్రేణులతో మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. టిడిపి బలపర్చిన జనసేన పార్టీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగుల అభివృద్ధి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం ఏలేశ్వరం పట్టణంలో ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తామన్నారు. అనంతరం మండలంలోని తిరుమాలి గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మొయ్యేటి సూర్య ప్రకాష్‌రావు, కరణం శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నీరుకొండ

దొరబాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 23వ వార్డు పరిధిలోని సినిమా సెంటర్, వీర్రాజుపేట, వ్యాపారపుంత తదితర ప్రాంతాలలో శనివారం వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి దొరబాబుకు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొరబాబు కుమార్తె సార్విక, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, వార్డు కౌన్సిలర్ ముప్పన శ్యామలాంబ, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.